

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

సోమవారం 29 డిసెంబర్ 2025 పేజీలు 8


# బాలికలు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలి

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినీమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** బాలికలు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.ఆదివారం మంత్రి నల్గొండ జిల్లా, మాడుగులపల్లి మండల కేంద్రంలో సుమారు 6 కోట్ల 74 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ పాఠశాల, కళాశాల భవనాలను ప్రారంభించారు. అంతేకాక 64 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించనున్న ప్రహరీకి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అమ్మాయిలు పట్టు పట్టి చదివి పైకి రావాలని, మాడుగుల పల్లి కేజీబీవీ నుండి గతంలో మంచి ర్యాంకు సాధించిన విద్యార్థినిని విశాఖపట్నంకు ఫ్లైట్‌ద్వారా పంపించడం జరిగిందని, ఈ సంవత్సరం ఎంసెట్లో మంచి ర్యాంకు తెచ్చుకున్న వారి చదువు ఖర్చులన్ని తానే భరిస్తానని మంత్రి తెలిపారు. మాడుగుల పల్లి కె జి బి వి పాఠశాల అభివృద్ధికి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అవసరమయ్యే సహకారాన్ని అందిస్తానన్నారు .అందువల్ల అమ్మాయిలు బాగా కష్టపడి చదువుకోవాలని, అబ్దుల్ కలాం చెప్పినట్లు మంచి కలలు కనడమే కాకుండా, వాటిని సాధించుకోవాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను సొంత పిల్లల్లా భావించి చదువు చెప్పాలని అన్నారు . నల్గొండ జిల్లా కేంద్రంలో బొట్టుగూడా ప్రాథమిక పాఠశాలను ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 3 కోట్ల రూపాయల వ్యయంతో అధునాతన సౌకర్యాల తో నిర్మాణం చేపట్టడం జరిగిందని, సంక్రాంతి లోపు రాష్ట్ర ముఖ్యమంత్రి చేత దానిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ప్రతిభ ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని, అందువల్ల ప్రజలు ప్రైవేటు పాఠశాలల వైపు ఆలోచించవద్దని తెలిపారు. నల్గొండ జిల్లా కేంద్రంలో 200 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులు పురోగతిలో ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా 20000 కోట్ల రూపాయలు ఖర్చు చేసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ (మిగతా వార్త 2వ పేజీలో)

# మెరుగైన సమాజపు నిర్మాతలు ఉపాధ్యాయులు

## శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** సమాజంలో ఉపాధ్యాయుల స్థానం సమున్నతమైనదని, దేశ ఉన్నతి ఔన్నత్యాన్ని కాపాడేది ఉపాధ్యాయులేనని, మెరుగైన సమాజపు నిర్మాతల ఉపాధ్యాయులే అని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మిర్యాలగూడ లో జరిగిన ఎస్ టి యు నల్గొండ జిల్లా అధ్యక్షులు కొనకంచి వీర రాఘవులు ఉద్యోగ విరమణ అభినందన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మిర్యాలగూడ శాసనసభ్యులు బి లక్ష్మారెడ్డి అన్నారు. ఉపాధ్యాయ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అన్నారు. స్టేట్ టీచర్స్ యూనియన్ ఎస్టియు ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సదానంద గౌడ్, ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ పాల్గొని ప్రసంగించారు.బీసీ జేఏసీ నాయకులు గటిక విజయ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల్లోనే అత్యంత చారిత్రక ప్రాధాన్యత కలిగిన సంఘం ఎస్టియు అని అలాంటి మహోన్నత సంఘ నాయకుడుగా వీర రాఘవులు చేసిన సేవలను కొనియాడారు. మాజీ ఎమ్మెల్సీ ఎస్టియు (మిగతా వార్త 2వ పేజీలో)

# స్వామివారిని దర్శించుకున్న త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ని భాష్యకార సిద్ధాంత పీఠాధిపతులు అనంత విభూషిత త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్‌స్వామి దర్శించుకుని ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు. జీయర్ స్వామికి ఆలయ సంప్రదాయ స్వాగతం ఆలయ అర్చకులు పలికారు. దర్శనానంతరం ఆలయ ముఖ మండపంలో ప్రవచనం చేశారు. స్వామీజీ..నల్లగొండ రామగిరిలోని సీతారామచంద్ర స్వామి దేవస్థానం లో ధనుర్మాసం నెలరోజులు ప్రవచనాలు అనుగ్రహము చేయనున్నారు..మిర్యాలగూడ లో మహాలక్ష్మి యాగం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు అని అన్నారు. వీరి వెంట వేణు గోపాల్, జీయర్ స్వామి శిష్య బృందం తదితరులు ఉన్నారు.

# స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**
శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి మంగళ శాసనముల తో యాదాద్రి స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు ఇల వైకుంఠపురం గా విరాజిల్లుతున్న యాదాద్రి స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను డిసెంబర్ 30వ తేదీ నుండి జనవరి 08 వ తేదీ వరకు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది ప్రతిరోజు శ్రీ స్వామివారికి విశేష అలంకరణ సేవలు కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారమైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులకు ఉత్తరద్వార దర్శనం రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారని ప్రత్యేక ఏర్పాట్లను చేయడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో పాల్గొనే భక్తుల కోసం ఆన్ లైన్ సేవలను అందుబాటులోకి తీసుకు వచ్చారు పది రోజులపాటు కానీ విని ఎరగని తరహాలో స్వామివారి అలంకరణ సేవలు వైభవంగా నిర్వహించడం జరుగుతుంది.వైకుంఠ ఏకాదశి డిసెంబర్ 30వ తేదీన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారు వేకువజామున ఉత్తర ద్వారం భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.భక్తుల కోసం ఆధ్యాత్మికత, సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందిస్వామి వారి దర్శనానికి వచ్చే ప్రతి భక్తునికి కూడా స్వామివారి అన్న ప్రసాదాన్ని అందజేయడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు ఆలయ నిర్వాహకులు సుదీర్ఘ దూరాల నుండి వచ్చే భక్తులకు ప్రత్యేకమైన పార్కింగ్ సదుపాయం ఆలయ పరిసర ప్రాంతాలతో పాటుగా పురవీధుల్లో మంచినీటి వసతి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.



సూర్య



# జీవితంలో చేసిన మంచిపనులే చరిత్రలో నిలుస్తాయి

## శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**మిర్యాలగూడ మేజర్ న్యూస్:** వ్యక్తుల చరిత్ర జీవితంలో వారు చేసిన మంచి పనులపై ఆధారపడి ఉంటుందని వారు చేసిన పసులే చరిత్రలో నిలుస్తాయని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మాజీ చైర్మన్ సిరికొండ మధు సూధనాచార్యులు అన్నారు. ఆదివారం పట్టణంలోని కళాభారతిలో నిర్వహించిన అన్నభీమోజు మదనాచారి పుస్తకావిష్కరణ సభలో వారు పాల్గొని మాట్లాడారు. మదనాచారి తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి కార్యకర్తలను కాపాడుకుంటూ పార్టీ పటిష్టతకు ఎనలేని కృషి చేశారని అన్నారు.. తన తోటి కాంగ్రెస్ మిత్రులు రాంరెడ్డిని హత్య గావించేందుకు వచ్చిన ప్రత్యర్థులను నిలువరించే క్రమంలో తాను సైతం అనారు హత్యలకు గురై చరిత్రలో నిలిచారని అన్నారు. వైద్యం, ప్రేమ గుణం ఆధారి వైజమని, అది భావితరాలకు ఆనాటి కార్యకర్తలకు మార్గ దర్శకమన్నారు. 1969తెలంగాణ ఉద్యమంలో జైలుకువెళ్లినాటి ఉద్యమంలో 370మంది విద్యార్థులు బలిదానంచేయడం జరిగిందన్నారు. జీవించింది తక్కువ కాలమైనప్పటికీ తనజీవితాన్ని ఇతరులకుఆదర్శంగానిలిచారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నల్లగొండ, వరంగల్ జిల్లాలప్రజలు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు, ఇక్కడి నాయకత్వానికి తిరుగు లేదని, పోరాటం చేసే నాయకులకు. కార్యకర్తలకు ఆయుధాలు తయారు చేసి అందించిన ఘనత ఇక్కడి విశ్వకర్మ లదన్నారు. . పోలీసుల దారులు చిత్రహింసలను సైతం విశ్వకర్మలు బలిఅయా ్యరని నాటి విశ్వకర్మల నుంచి నేటి మావోయిస్ట్ మల్లోజు వీరన్న..శ్రీకాంతాదారి, కొత్తపల్లి జయశంకర్ అనేక మంది త్యాగాలుఇమిడి ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు కెతావత్ శంకర్ నాయక్, ఎంసీ. కోటిరెడ్డిలు మాట్లాడుతూ ఆచారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కడు కృషి చేయాలన్నారు. ఆయన మిగ్రహ స్థాపన కోసం తమవంతుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, నాయకులు సిడీ కవిసమార్, చిరుమర్రి కృష్ణయ్య, సిద్ధార్థ, బంటు సైదులు, సాధినేని శ్రీనివాస్, గౌరీశంకర్ అన్నబీమోజు నాగార్జునచారి ముదిరెడ్డి నర్సిరెడ్డి, మదనాచారి వేణుగోపార్ రెడ్డి. పుస్తక రచయిత తావకొండ సురేష్, చిట్టిబాబునాయర్, యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి ఇలియాన్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ దిక్సూచి కాంగ్రెస్ పార్టీ

### -దేశం కోసమే కాంగ్రెస్ పోరాటం
### -బిజెపి ముక్త్ భారత్ కోసం కాంగ్రెస్ సిద్ధం
### -ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం
### తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కోసం కాకుండా దేశంకోసమే కాంగ్రెస్ పోరాటం చేసిందని, బిజెపి ముక్తి భారత్ కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సిద్ధంగాఉండాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పిలుపునిచ్చారు. ఆదివారం 140 వ కాంగ్రెస్ పార్టీ ఆవి ర్భావ దినోత్సవం సందర్భంగా తిరుమలగిరి పట్టణకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశ దిక్సూచి కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. బ్రిటిష్ ల బానిస సంకెళ్లను విముక్తి చేసి, దేశానికి స్వతంత్రం సాధించి, నవభారత నిర్మాణానికి పునాదులు వేసి, దేశాన్నిఅభివృద్ధిలో అగ్రస్థానంలో నిలబెట్టినపార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. త్యాగం నుంచి స్వప్నం వరకు, ఉద్యమం నుంచి పాలన వరకు దేశమంటేనే కాంగ్రెస్అని తెలిపారు. నాడు కాంగ్రెస్సారథ్యంలో ఎంతోమంది ప్రాణ త్యాగాల ఫలితమే నేటి అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందుతున్నాయని అన్నారు. త్యాగాల పునాదులపై కాంగ్రెస్ పార్టీ దేశాన్ని నిలబెడితే, ఇవ్వాలా భారత చరిత్రను కాషా య పార్టీ చేదలుపురుగులలా దేశ సహజ సంపాదన తింటున్నాయి అని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చి, స్వతంత్ర సమరయోధుల త్యాగాలను వక్రీకరిసు న్నారు. వ్యవస్థలను బానిసలుగా చేసి నియంత పాలన చేస్తున్నారు అని ఘాటు గా స్పందించారు.సర్వమాత సమ్మేళనంగా వీరజిల్లే భారతవనిని మతం ముసు గు లో ఆర్ఎస్ఎస్ వ్యవస్థ కలుషితం చేస్తుంది అని అన్నారు. అభినవ భారతంలో ఈ దేశానికి మరో స్వతంత్రం రావాల్సి ఉందని,కాంగ్రెస్ పార్టీ సారథ్యం లోనే మరో విముక్తి పోరాటం చేయాల్సి ఉందని పిలుపునిచ్చారు. దేశ ఆవశ్యాకతను దెబ్బతీసే మతపిచ్చిగాళ్లను బంగాళాఖాతంలో కలపాల్సిన సమయం ఆసన్నమయినది అని తెలిపారు. ఆనాటి కాంగ్రెస్ శ్రేణుల త్యాగం, ధైర్యం ఆయుధాలుగా చేసుకొని బిజెపి ముక్త్ భారత్ కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఉద్యమానికి సిద్ధపడాలని అన్నారు.మోడీ ప్రభుత్వం కాంగ్రెస్ హ యాంలో స్థాపించిన సంస్థలను నిర్వీరం చేస్తుందని, ప్రజల అధికారులను ఆర్ఎస్ఎస్ లక్కోవడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పు డూ మతం పేరుతో ఓట్లు అడగలేదని, ప్రజలను ఐక్యం చేస్తుందని కానీ బిజెపి మాత్రం విడదీస్తుందని విమర్శించారు. ఎన్నికల గురించి కాదు దేశం కోసమే మన పోరాటం అంటూ ఎమ్మెల్యే సామెల్ వెల్లడించారు. మన రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెం టీలు, సంక్షేమ ఫలాలు అర్హులైన అందరికీ అందుతాయని అన్నారు. త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో గాని స్థానిక ఎంపీటీసీ , జెడ్పిటిసి ఎన్నికల్లో మన కాంగ్రెస్ పార్టీ జెండా తుంగతుర్తి నియోజకవర్గ గడ్డ మీద రెపరెపలా డాలని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్, జిల్లా నాయకులు కందుకూరి అంబేద్కర్, మండల సేవాదళ్ అధ్యక్షులు యాదగిరి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, తుంగతుర్తి నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, నాయకులు చింతకాయల సుధాకర్, వంగాల దానయ్య, మాజీ కౌన్సిలర్లు గుగులోతు భాస్కర్ నాయక్, బత్తుల శ్రీనివాస్, దుప్పల్లి అబ్బాస్, యాదగిరి, సర్పంచులు ధరావతు రామోజీ, గుగులోతు ప్రేమ్ కుమార్, బానోతు లక్ష్మణ్ నాయక్, తాటి పాముల సర్పంచ్ కిషన్, బాలాజీ, లకావతు భగవాన్ సింగ్, బిచ్చు నాయక్, ఉప సర్పంచ్ భూక్యా నరేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**మునగాల, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని మునగాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి పతాకావిష్కరణ గావించి కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోని పేద మధ్యతరగతి కుటుంబాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఉత్తం ప్రవేశపెడుతున్న ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, కాసర్ల శ్రీనివాసరావు, ఉప్పుల జానకి రెడ్డి, శెట్టి గిరి, బెజవాడ గోవర్ధన్, అక్కినపల్లి రవి, అంజయ్య, సురేష్ ,శ్రీను, నాగరాజు ,సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలి

(మొదటి పేజీ తరువాయి)

రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు.కెజిబివి పాఠశాలకు డ్యూయల్ డెస్క్ లు కావాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కోరిన మీదట మంత్రి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అవసరమైన ఫర్నిచర్ ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. మాడుగుల పల్లి మండల కేంద్రంలో 14 కోట్ల రూపాయలతో తహసిల్దార్, ఎంఈఓ, పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ గత సంవత్సరం బాగా చదివి మంచి జిపిఎ తెచ్చుకున్న విద్యార్థులను ఫ్లైట్ ద్వారా విశాఖపట్నం పంపించామని, ఈ సంవత్సరం స్థలంతో నిమిత్తం లేకుండా దేశంలో ఎక్కడికైనా పంపిస్తామని, అందువల్ల కష్టపడి చదవాలని చెప్పారు. మాడుగుల పల్లి కె జి బి వి కి కొత్త బిల్డింగు రావడం వల్ల అన్ని సౌకర్యాలు సమకూరుతాయని, అందువల్ల బాగా చదువ ్కొని సమాజంలో ఉన్నత స్థానాలు పొందాలని చెప్పారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , మాడుగులపల్లి సర్పంచ్ నరేష్ , తదితరులు మాట్లాడారు. ముందుగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సునీత పాఠశాల రిపోర్టు చదివి వినిపించారు. మిర్యాల గూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ వై .అశోక్ రెడ్డి, డీఈవో బిక్షపతి, స్థానిక తహసిల్దార్, ఎంపీ డీవో, ఎంఈఓ, ప్రజా ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మెరుగైన సమాజపు నిర్మాతలు ఉపాధ్యాయులు

(మొదటి పేజీ తరువాయి)

నాయకులు కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంలో కొట్టుకుపోతున్న పిల్లల్లో నైతిక విలువలు పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యా యులదే అని, భారత విద్యారంగం ప్రపంచ స్థాయిన అందుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో బల్దూరు శ్రీనివాసరావు, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, ఎస్టియు నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తండు భాను ప్రకాష్ గౌడ్, మిర్యాలగూడ ఎస్ టి యు మండల అధ్యక్ష కార్యదర్శులు వీరనారాయణ, విజయ భాస్కర్, మండల విద్యాధికారి మంగ్యా నాయక్, బాలాజీ నాయక్, కె.వి సత్యనారాయణ, ఆర్ శ్రీనివాసరావు కందిమల్ల నరేందర్ రెడ్డి, కొనకంచి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**చిలుకూరు, మేజర్ న్యూస్:** చిలుకూరు మండలంలోని గ్రామాలలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి నేటికీ 140 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా మండలంలోని గ్రామాలలో చిలుకూరు, రామాపురం, కొండా పురం, చిన్నారి గూడెం, నూతన సర్పంచులు, నూతన ఉపసర్పంచ్ లు పార్టీ నాయకులు, పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, కార్యకర్తలు తో కలిసి భారీగా ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంది. అనంతరం స్వర్గీయ గాంధీ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, విగ్రహాలకు పూల మాలలు అర్పించి భారతదేశానికి వారు చేసిన సేవలను కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఆవిర్భ వించిన నాటి నుంచి నేటి వరకు మన దేశంలో ఎక్కడైనా అభివృద్ధి జరిగిందం టే ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో చిలు కూరు సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, ఉప సర్పంచ్ బెల్లంకొండ నాగయ్య, మాజీ సర్పంచ్ కొడారు వెంకటేశ్వర్లు ( బాబు) గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ సొందు మియా, రామాపురం సర్పంచ్ వేమూరి సతీష్, ఉప సర్పంచ్ పాయిలి చంద్రకళ నరసింహారావు, కీత వెంకటేశ్వర్లు, నలబోతు సత్యనారాయణ, మీసాల గంగా లింగయ్య, షేక్ హస్నా, రాయబార వెంకటేశ్వర్లు, కొండాపురం గ్రామ కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ బుడిగం సైదమ్మ లింగయ్య, గ్రామ శాఖ ఇన్చార్జి తొగరు శ్రీను, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ భాష్యం ఉపేందర్, శ్రీరామ్, రామకృష్ణ, చిన్నారి గూడెం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ మాతంగి నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ పుట్టపాక వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పిం డ్రాతి హనుమంతరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మీనారాయణ, కంప సటి గోపి, కమతం నాగరాజు, పిండ్రాంతి శ్రీనివాసరావు గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**వలిగొండ, మేజర్ న్యూస్:**అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కృషి చేస్తోందని రోడ్లు. భవనాలు. సినిమాటోగ్రఫీ శాఖల.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మంత్రి పాల్గొని అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి దేవాలయం నుండి రాజీవ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఎగురవేశారు భువనగిరి వలిగొండ మండలాలకు చెందిన సర్పంచులకు ఉపసర్పంచ్ లకు వార్డు మెంబర్లకు మంత్రితో పాటు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య.ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేశారు వలిగొండ నుండి కాటిపల్లి వరకు 50 కోట్లతో నూతనంగా నిర్మించిన బీటీ డబుల్ రోడ్డును ఆదివారం మంత్రి ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండలంలోని సంగెం గ్రామం వద్ద బీమాలింగం బ్రిడ్జికి 50 కోట్లకు టెండర్ పూర్తయిందని వలిగొండ నుండి వేలువర్తి మీదుగా ముత్తిరెడ్డిగూడెం వరకు బీటీ డబుల్ రోడ్డుకు 50 కోట్లకు ప్రతిపాదనలు పంపించామని తెలిపారు భువనగిరి నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో రహదారులు పటిష్టం చేస్తామన్నారు రైతు సంక్షేమంలో భాగంగా రుణమాఫీ రైతు భరోసా పంటకు మద్దతు ధర కల్పించామని చెప్పారు కాలేశ్వరం అవినీతి రాష్ట్రములో సంక్షేమ పథకాల అమలు గురించి కెసిఆర్ కు ధైర్యముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సవాల్ విసిరారు భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి



మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేశామన్నారు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు రూ 500 కి గ్యాస్ సిలిండర్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పరిమితి రూ పది లక్షల వరకు పెంచామని తెలిపారు అంతకుముందు మండలం లోని సుంకిశాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య భీమానాయక్ కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కృష్ణారెడ్డి భువనగిరి వలిగొండ నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు మెంబర్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆలయంలో వైభవంగా నిత్యారాధనలు



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** పంచనారసింహులు కొలువై ఉన్న యాదాద్రి పుణ్యక్షేత్రంలో అదివారం భక్తజనుల ఆరాధనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. వరుస సెలవులుఆదివారం సెలవురోజు కావడంతోయాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ పెరిగింది.ఉదయం నుంచే భక్తులు తమ కుటుంబ సభ్యులతో క్యూలైన్ల లో బారులు తీరారు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ మాడవీధులు,కళ్యాణకట్ట, పుష్కరిణి, వ్రత మండపం, వాహనాల పార్కింగ్, ఘాట్ రోడ్డు పరిసరాలు భక్తులతో కిటకిట లాడుతున్నాయి.ధర్మ దర్శనం.రెండున్నర గంటల సమయం,ప్రత్యేక ప్రవేశ దర్శనం. గంటన్నర సమయం పడుతోంది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్షేత్రాన్ని సందర్శించి హరి హరులను దర్శించుకున్నారు. భక్తులు తమ కుటుంబీకులతో కొండ కింద లక్ష్మీ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, సంకల్పం చేపట్టారు. పలువురు తలనీలాలు సమర్పించారు. శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

## పిట్టలగూడాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా




గుర్రంపోడ్, మేజర్ న్యూస్: తనపై నమ్మకం ఉంచి సేవ చేసే భాగ్యాన్ని కల్పించిన పిట్టలగూడెం గ్రామ ప్రజలకు ఓటర్లకు మరియు కార్యకర్తలకు నూతనంగా ఎన్నికైన పిట్టలగూడెం సర్పంచ్ సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గుర్రంపోడు మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలకు, అండగా నిలిచిన మహిళలకు,ప్రతి ఓటరుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. "ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, మండల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను. ప్రజలకు ఏ కష్టం వచ్చినా, ఏ సమస్య ఉన్నా నేను ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటాను" అని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు గ్రామంలోని సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తానని, అందరి సహకారంతో పిట్టలగూడెం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిట్టలగూడెం ఉప సర్పంచ్ అంబేద్కర్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మరెడ్డి యాదగిరి రెడ్డి, లక్ష్మారెడ్డి, పలువురు నాయకులు మరియు మద్దతుదారులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



**సూర్యాపేట, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఆదివారం హైదరాబాద్ లోని ఆయన నివాసం లో రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసి పూల బొకే అందజేసి ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో నియోజకవర్గం లో పార్టీ అభ్యర్థులను తనదైన శైలి లో ప్రచారం చేసి గెలిపించడం లో ముఖ్య పాత్ర పోషించడం తో సీఎం అభినందించారు. రానున్న మున్సిపల్, జెడ్పిటిసి ఎన్నికల్లో ఇంకా బాగా పనిచేయాలని కోరినట్లు తెలిపారు.అదే విధంగా నియోజక వర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అని తెలిపారు ఈ సందర్భంగా తన తండ్రి స్వర్గీయ దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరును ఎస్.ఆర్.ఎస్.పి -2 కు పెట్టినందుకు గాను సీఎం కు కృతజ్ఞతలు తెలిపారు.

## మన్ కీ బాత్'ను వీక్షించిన బీజేపీ నేతలు



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** పట్టణ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ 32,33,36 బూత్ లలో ప్రధాని మోదీ 129వ 'మన్ కీ బాత్ ' కార్యక్రమాన్ని నాయకులు వీక్షించారు.టీవీలను ఏర్పాటు చేసి ప్రధాని చెప్పిన సందేశాలను విన్నారు. ఈ సందర్భంగా భాజపా పుర కమిటీ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ మాట్లాడుతూ..'మన్ కీ బాత్' వల్ల దేశాల్లోని మారుమూల గ్రామాల్లో జరుగుతున్న విశేషాలు మానవ అభివృద్ధి ఆలోచనలు బయటకి తెలుస్తున్నాయన్నారు.'మన్ కీ బాత్'129వ కార్యక్రమంలో మోదీ ప్రసంగిస్తూ.. నేటి భారత దేశం రక్షణ రంగంలో ఎటువంటి రాజు పడదని ప్రపంచం గుర్తించిందని, వందేమాతరం 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా భావోద్వేగం కనిపించిందని, క్రీడలో ఐసీసీ చాంపియన్ ట్రోఫీ భారత జట్టు గెలుచుకుందని, మహిళా క్రికెటర్లుఅంతర్జాతీయ క్రికెట్ కప్ గెలిచారని ప్రసంగించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు రమణగొని శంకరయ్య, మాజీ నియోజకవర్గ పార్టీ కన్వీనర్ దూడల బిక్షం, ముత్యాల భూపాల్ రెడ్డి, మాజీ వార్డ్ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, కట్ట కృష్ణ, ఉబ్బు బిక్షపతి, దిండు భాస్కర్, కడారి ఐలయ్య యాదవ్, గోషిక పురుషోత్తం, బడుగు కృష్ణ, గోషిక నీరజ, బూత్ అధ్యక్షులు గోషిక భావన ఋషి, గోశిక ధనంజయ,గోష్క నరహరి జెల్ల నారాయణ, పేరపల్లి లింగస్వామి, నరసింహ చారి, మురళి,శ్రీనివాస్, జనార్దన్,ప్రమీల, దేవకమ్మ,లక్ష్మమ్మ బాలరత్నం,మల్లేశం పాల్గొన్నారు.

## నసర్లపల్లి సర్పంచ్ కి ఘనసన్మానం



**చింతపల్లి, మేజర్ న్యూస్:** .చింతపల్లి మండల డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో నసర్లపల్లి గ్రామ సర్పంచ్ పంబలి. మాలతి వెంకటయ్య కి ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో చింతపల్లి మండల డీలర్లు కొక్కొండ్ల. నారాయణ, మహ్మద్ .నఫీసా సలీమ్,పొట్టుముతు. గోవర్ధన్,పున్ రెడ్డి. అశోక్ రెడ్డి, దొంతం .చంద్రశేఖర్ రెడ్డి, ముద్దం. వెంక టయ్య,చెట్టిమల్ల. గోవర్ధన్,బొడ్డు. యాదగిరి, రేణుకుంట్ల. వజ్రమ్మ వెంకటయ్య,పొగాకు. ఈశ్వరప్ప ఆదిమూలం. మహేష్,వూరే. సత్యనారాయణ, రామావత్. కేశ్యానాయక్ ,వడ్త్య .హనుమా నాయక్, పొట్టుముత్తు .గోవర్ధన్, కాసారపు. మమత రమేష్, దెంది .సరిత శేఖర్ రెడ్డి,తోకల. లింగయ్య, పుప్పాల. శ్రీని.వాస్, ఉజ్జిని .లక్ష్మణ్ రావు,షేక్ జహంగీర్, గువ్వల. శ్రీనివాస్ రెడ్డి, జంగిటి .కృష్ణ, మేకల .వెంక టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

**సూర్యాపేట క్రైమ్, మేజర్ న్యూస్:**



పట్టణంలోని రాజీవ్ నగర్ కు చెందిన బండారు మురళి (36) మనస్థాపనతో ఆత్మ హత్య చేసుకున్నాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని రాజీవ్ నగర్ కు చెందిన మురళి మున్సిపాలిటీ లో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తుండగా గత పది సంవత్సరాల క్రితం యాక్సిడెంట్ జరిగి కాలు ఇన్ఫెక్షన తో బాధ భరించలేక డిసెంబర్ 27న రాత్రి 8 గంటల సమయంలో స్మశాన వాటిక వద్ద రేలింగుకు తన లొంగితో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోగా భార్య మమత ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్ఐ మహేంద్ర నాథ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వేంకటేశ్వర స్వామి ఆలయంలో కళ్యాణోత్సవం



కొండమల్లేపల్లి, మేజర్ న్యూస్: కొండమల్లేపల్లి మండల పరిధిలోని వర్ధమానుగూడెం గ్రామపంచాయతీ పీల్యతండా లో గల స్వయంబు వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈనెల 30న కళ్యాణోత్సవము నిర్వహించనున్నట్లురాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులు నేనావత్ రాంబాబునాయక్ తెలిపారు. ఈ కల్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు. ఈ కల్యాణోత్సవం సందర్భంగా వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం విగ్రహానికి అభిషేకం, హెూమం, కల్యాణం వేద పండితుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరుపనున్నట్లు తెలిపారు.

# పాక హనుమంతు అంతిమయాత్ర.. ఉప్పొంగిన జనం

## భారీగా మోహరించిన పోలీసులు
## విప్లవ గేయాలతో మార్మోగిన పుల్లెంల
## అశ్రునయనాలతో మృతదేహం వెంట నడిచిన వేలాది మంది జనం
## కదిలొచ్చిన ప్రజా సంఘాలు





నల్గొండ ప్రతినిధి,మేజర్ న్యూస్ః

ఈనెల 25వ తేదీన ఒడిశా రాష్ట్రం కాంద మాల్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పాక హనుమంతు అలియాస్ గణేష్ అంత్యక్రియలు ఆదివారం ఆయన స్వగ్రామమైన నల్లగొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామంలో జరిగాయి. ప్రజా సంఘాలు,కళాకారులు, వేలాదిమంది జనం పాక హనుమంతుకు విప్లవ గేయాలతో ప్రజా సంఘాలు, ప్రజలు తుది వీడ్కోలు పలికారు. అతి పేద కుటుంబంలో జన్మించిన పాక హనుమంతు దాదాపు నాలుగున్నర దశాబ్దాలపాటు మావోయిస్టు ఉద్యమంలో పనిచేసి కేంద్ర కమిటీ సభ్యుడి స్థాయికి ఎదిగి, ఎన్కౌంటర్లో హనుమంతు మృతి చెందిన విషయాన్ని పోలీసులు కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో ఆయన కుటుంబ సభ్యులు శనివారం అక్కడికి వెళ్లి పోస్టుమార్టం జరిగిన అనంతరం మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చారు. పుల్లెంల గ్రామంలో గణేష్ అంతిమయాత్ర ఉప్పొంగిన జనం కన్నీళ్ళతో విప్లవ యోధునికి వీడుకోలు పలికారు.పాక హనుమంతు చిన్నతనంలో గడిపిన ఇంటి ఆవరణలోనే మృతదేహాన్ని ఉంచారు.ఆయన కుటుంబ సభ్యులు ఎవరూ ఇంట్లో లేకపోవ డంతో ఆ ఇల్లు పూర్తి శిలావస్థకు చేరింది.అక్కడే టెంట్లు ఏర్పాటు చేసి ఆయన భౌతిక కాయాన్ని ఉంచారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం ఉద్యమంలో చేరిన నాటి నుండి తల్లిదండ్రులు చనిపోయినా హనుమంతు స్వగ్రామానికి రాలేదు.దీంతో హనుమంతు ఎలా ఉన్నాడో చూడాలన్న ఆత్రుత గ్రామస్తుల తో పాటు అందరిలో కనిపించింది.ఆయన చితికి సోదరులు నిప్పు అంటించారు. నలుమూలల నుండి ప్రజా సంఘాల నాయకులు ఉల్లెంలకు తరలివచ్చారు మున ుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, పాక హనుమంతు మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. పేద, పీడిత వర్గాల హక్కుల కోసం పోరాడిన హనుమంతు మరణం బాధా కరమన్నారు.కాగా హనుమంతు మృతదేహానికి కాంగ్రెస్,బీ ఆర్ఎస్ సిపిఎం, సిపిఐ నాయకులు హాజరై నివాళులు అర్పించారు.డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, డాక్టర్ చెరుకు సుధాకర్, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, రవి, వివిధ ప్రజాసంఘాల నాయకులు,ప్రజా గాయకులు పాల్గొన్నారు.

## కొంపముంచిన అత్యుత్సాహం మన గ్రోమోర్ లైసెన్స్ రద్దు



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** ఎవ్వరు చూడడం లేదు. ఎవరేం చేస్తారు చూసుకుందాంలే అనే అహంకార ధోరణిలో అడ్డంగా బుక్ అయ్యింది మన గ్రోమోర్ సెంటర్. వివరాల్లోకి వెళితే రాజుపేటతండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మన గ్రోమోర్ కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ రైతులకు యూరియా ఇవ్వడంలో జాప్యం చేస్తూ ఏకంగా ప్రభుత్వ పోర్టల్ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ లోనే లోపం ఉందంటూ ఈజీగా దాటవేశాడు. స్లాట్ బుక్ అయిన తర్వాత యూరియా కోసం వచ్చిన రైతులకు డీలర్ యాప్ లో సక్సెస్ కొట్టకుండా ప్రైవేటు వ్యక్తులకు బ్లాక్ లో అమ్ముకున్నారు. ఆగ్రహించిన రైతులు ధర్నా చేయ డం అందులో ఒక వ్యక్తి జిల్లా కలెక్టర్‌కు వీడియో పోస్ట్ చేస్తుండడంతో అప్రమత్తమైన వ్యవసాయ అధికారులు మునుగోడు ఏ డి ఏ వేణుగోపాల్ కి సమాచారం అందించడంతో ఆయన హుటాహుటిగా మన గ్రోమోర్ సెంటర్ కి వచ్చి తనిఖీ నిర్వహించారు.మన గ్రోమోర్ యాజమాన్యం ప్రభుత్వ పోర్టల్ యాప్ లో లోపం ఉందంటూ రైతులకు చెప్పడం నిబంధనలకు విరుద్ధంగా యూరియా విక్రయించినట్లు గుర్తించారు. ఈ నెల 24న మర్రిగూడ మన గ్రోమర్ డీలర్ 19.98 మెట్రిక్ టన్నుల (444 బస్తాలు) యూరియాను పొందడం జరిగిందని, దానిని ఈ నెల 25 ,26 తేదీలలో అనధికారికంగా స్లాట్ బుక్ చేసుకోనని రైతులకు విక్రయించారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 'ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్-1985' లోని క్లాజ్ 31 ప్రకారం, సదరు డీలర్ లైసెన్స్ ను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో ఏడిఏ పేర్కొన్నారు. ఎరువుల విషయంలో నిబంధనలు అతిక్రమించే ఏ ఎరువుల డీలర్ పైనైనా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**హుజూర్నగర్ టౌన్, మేజర్ న్యూస్ః** హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు పార్టీ జెండాను ఎగరవేసినారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందా లేకున్నా ఎల్లప్పుడు కార్యకర్తల కు వెన్నంటి ఉంటున్నపార్టీ కాంగ్రెస్ పార్టీ అని పలువురు నాయకులు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు దొంగరి వెంకటేశ్వర్లు, సాముల శివారెడ్డి, దొంతగాని శ్రీనివాస్ గౌడ్, గెల్లి రవి, ఎండిఅజిజ్ పాషా, సమెట్ట సుబ్బరాజు, కోడి ఉపేందర్ యాదవ్, కొల్లపూడి యోహను, ఎడవెల్లి వీరబాబు, వల్లభ దాస్ కృష్ణ, సైదా మేస్త్రి, కోతి సంపత్ రెడ్డి, ఎండిమన్సూర్ అలీ, గంజి శివ, బుల్లెద్దు జైలు, కంకణాల పుల్లయ్య,పోతన బోయిన రామ్మూర్తి,అట్లూరు హరిబాబు, గొట్టే రామయ్య, చిట్యాల అమర్నాద్ రెడ్డి, బాచి మంచి చంద్రశేఖర్, ఎండి మజీద్, బెల్లంకొండ శ్రీనివాస్, ముషం సత్యనారాయణ, మేళ్లచెరువు ముక్కంటి, గొట్టుముక్కల రాములు, కస్తాల దిల్లు, కస్తా సైదులు,సాలిగంటి గణేష్,బొడ్డు గోవింద రావు, ఎర్రంశెట్టి పిచ్చయ్య, పల్లపు పెద్దబ్బాయి, సులువా చంద్రశేఖర్, సంక్రాం తి కోటేశ్వరరావు, బెల్లంకొండ వెంకటనారాయణ, రాయల వెంకటేశ్వర్లు,బచ్చు రామారావు, నేపాల్,ఉద్దండు, షేక్ సోహెల్, దాసరి రాములు, ఉప్పల వెంకటేశ్వర్లు, బెల్లంకొండ భార్గవ్, కుక్కడుపు వీరబాబు తదితరులు పాల్గొన్నారు

## రానున్న ఎన్నికల్లో రాజ్యాధికారం దిశగాముందుకు సాగాలి



**అడ్డ గూడూరు, మేజర్ న్యూస్ః** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్రానున్న ఏ ఎన్నికలు వచ్చినా ఎస్సీ, ఎస్టీ బీసీలు రాజ్యాధికార దిశగా ముందుకు సాగాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బి.ఆర్.ఎస్.ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం నాడు మండల కేంద్రంలోని ఇటీవల స్థానిక ఎన్నికలలో గెలుపొందిన బీసీ సర్పంచులకు ఆత్మీయ సన్మానం చేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశ జనాభాలో 70 శాతం ఉన్న బీసీలను అగ్ర కులాలకు రాజకీయ నాయకులు బీసీలను జెండా లను మోయించుకుంటూ జిందాబాద్ లు కొట్టించుకుంటున్నారే తప్ప , రాజకీయంగా ఎదగనీవ్వకుండా కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బీసీలుమేల్కొని రానున్న ఏఎన్నికలు వచ్చినా జనరల్ స్థానాల్లో కూడా బీసీలు సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ ఇంచార్జి అనంతుల దేవాంజీ , మాజీ ఎంపిటిసి బాకీ బాలయ్య, బీసీ నాయకులు బొమ్మగాని లక్ష్మయ్య వివిధ గ్రామాల సర్పంచులు పూజారి వనజ, సైదులు, రాచకొండ రమేష్, ఏనూతన ఉపేంద్ర , నాగరాజు, బాలశౌరి , కన్నెబోయిన లింగస్వామి, చుక్క బాబు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగికి శ్రద్ధాంజలి ఘటించిన కమీషనర్



సూర్యాపేట క్రైం, మేజర్ న్యూస్ః సూర్యాపేట మున్సిపాల్టీలో పారిశుద్ధ్య విభాగంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగి గా పనిచేస్తున్న బండారు మురళి అకాల మరణం చెందదంతో ఏరియాహాస్పిటల్‌లో ఉన్న మురళిపార్థివ దేహానికి మున్సిపల్ కమిషనర్ చొక్క హన్మంత రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ సార గండ్ల శ్రీనివాస్ , మాజీ కౌన్సిలర్ వల్దాస్ దేవేందర్ , బిఆర్ఎస్ పట్టణ నాయకులు వల్దాస్ జానీ సానిటరీ జవాన్లు వేణు, ఖమ్రుద్దీన్ హనుమంతు, శ్రీను, విక్రమ్, శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**కనగల్, మేజర్ న్యూస్ః** మండల కేంద్రమైన కనగల్ చెందిన నీలకంఠం ధనుంజయ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఏడోవాడుకుచెందిన భారీ శ్రీను, వారి స్నేహితులు కలిసి మృతుని కుటుం బానికి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మృతుని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. మృతునికుటుంబానికి అన్ని వేళలా ఆదుకుంటామని తెలియజే శారు. కార్యక్రమంలో బొడ్డు సైదులు, దేశిడి గోపి, నక్క సైదులు, మహేశ్వరం గిరి, దేశిడి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ లక్ష్మయ్య



**నాగారం, మేజర్ న్యూస్ః** నాగారం మండల పరిధిలోని పేరబోయిన గూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఉయ్యాల జాన్ వెస్లీ కడారు కొమురయ్యల కుటుంబాలను సర్పంచ్ గండమల్ల లక్ష్మయ్య ఆదివారం సందర్శించారు.ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసే నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఇరు కుటుంబాలకు 5000 రూపా యలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.

## సర్పంచ్ ను సన్మానించిన వెంకటేష్ గౌడ్



**చౌటుప్పల్, మేజర్ న్యూస్** మండల పరిధి నూతనంగా పదవి బాధ్యతలు స్వీక రించిన పీపల్ పహాడ్ గ్రామ సర్పంచ్ పూలనగారి నాగేశ్వరి-అశ్విన్ లను కాంగ్రెస్ ఒబీసీ సెల్ మండలఅధ్యక్షుడు నల్లెంకి వెంకటేష్ గౌడ్ శాలువతో సత్క రించి జ్ఞాపిక అందజేశారు.ఈ కార్యక్రమంలో పీపల్ పహాడ్ గ్రామఉపసర్పంచ్ బక్కన గారి శ్రవణ్ గౌడ్, 4వ వార్డు సభ్యుడు బద్దం సుధాకర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు బోయపల్లి అరుణ్ కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షుడు ఎర్ర పెంటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర నాగరాజు, చిదుగుల్ల వెంకటేష్,ఎర్ర పరమేష్, వరికుప్పల నరేష్, అనిల్,రేవెల్లి శ్రీకాంత్, నల్లెంకి శశి గౌడ్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్‌కు ప్రాధాన్యత ఇస్తాం

సూర్యాపేట, మేజర్ న్యూస్: స్థానిక సంస్థల ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కు ప్రాధాన్యత ఇస్తామని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నర్సయ్యలు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ అధ్యక్షతన యూత్ కాంగ్రెస్ జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి యూత్ కాంగ్రెస్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చేవారని వారుచూపిన బాటలోనే మేము కూడా జిల్లాలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ గుండెకాయ లాంటిదని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు క్షేత్రస్థాయిలో తీసుకెళ్లేలా పనిచేయాలని అన్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ మాట్లాడుతూ జిల్లా కమిటీతో పాటు నియోజకవర్గ, మండల కమిటీలను సమన్వయం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచనల మేరకు శక్తి వంచన లేకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేస్తామన్నారు. తనను యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా ప్రతిపాదించిన స్వర్గీయ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, తన గెలుపుకు విశేష కృషిచేసిన మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నేత పోతు భాస్కర్, రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నర్సయ్యలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో



సర్పంచులుగా, ఉప సర్పంచ్ లుగా, వార్డు సభ్యులుగా విజయం సాధించిన యూత్ కాంగ్రెస్ నాయకులను సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన యూత్ కాంగ్రెస్ జిల్లా ఇన్చార్జులు వేలిమినేటి సురేష్, రమ్య కృష్ణ, సునీల్ లతో కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జవహర్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రావ్య సుధీర్ రెడ్డి, కందుకూరి అంబేద్కర్, సోషల్ మీడియాలో ఇంచార్జ రామడుగు నవీన్ చారి, విజయ భాస్కర్, అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ అజీమ్, జవీద్, పట్టణ అధ్యక్షులు బొడ్డు సాయి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వినయ్, పవన్, సుదీర్, మండల అధ్యక్షులు వాలీ, అల్లేష్, శివ, సృజన్, సమీర్, గణేష్, మహేందర్, టీ సాయి, నాగరాజు, చెంచల నిఖిల్ నాయుడు, లక్మణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ



**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:** అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సూచన మేరకు నేరేడుగొమ్ము మండలం గుర్రపుతండా గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి, పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నేరడుగొమ్ము కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గొప్పతనం గురించి వివరిస్తూ పార్టీకి సేవలు చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపుతో పాటు పదవులు వస్తాయని అన్నారు.నూతనంగా తిమ్మాపురం ఉపసర్పంచ్ గా ఎన్నికైన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నీలం ఆంజనేయులు యాదవ్ ని మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య,నూతన సర్పంచులు కేతావత్ లక్ష్మి బహదూర్ సింగ్,పులికంటి సుధాకర్,ఉపసర్పంచ్ లు ఎలిజర్ల శ్రీను,నీలం ఆంజనేయులు యాదవ్, రజిని కుమార్,మాజీ సర్పంచ్ రవీందర్,మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడ సైదులు,నాగటి హరీష్,కుంభం రామకృష్ణ గౌడ్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులకు సన్మానం




**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలుపొందిన గుర్రంపోడ్ మండల కేంద్ర సర్పంచ్ జాల యాదయ్య యాదవ్,పిట్టలగూడెం సర్పంచ్ సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి లను ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ నందు ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు రావుల వెంకటనారాయణ గౌడ్, అధ్యక్షులు ఎడవల్లి రమేష్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు వద్దిరెడ్డి శివారెడ్డి,దాము యాలాద్రి, పోలేపల్లి శేఖర్ లు ఘనంగా శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన సర్పంచులు మాట్లాడుతూ ..తమ గ్రామాలలోని అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు మండల ప్రజలకు తెలియజేయడానికి ప్రెస్ క్లబ్ సభ్యులు సహకరించాలని కోరారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నడిగూడెం మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు,రామాపురం సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి,అన్నారు. ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోళ్ళ నర్సిరెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రామాపురం సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి, నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్ లు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని, తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.పార్టీ బలోపేతంతో పాటు ఎన్నిక ఏది జరిగినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని కోరారు. రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల సహకారంతో నడిగూడెంతో పాటు మండలాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీనివాస్ ,చిల్లంచర్ల సత్యనారాయణ, గుండు చిన్న శ్రీను, కాసాని వెంకన్న,వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్, దున్నా లింగయ్య,నాగవరపు రాము,గుండు మహేంద్ర ప్రసాద్, కాసాని మాదవి గోపీనాథ్,,షేక్ నాజీయా రియాజ్,గుండు విజయ రామారావు,పల్లపు శ్రీనివాస్,కాసాని శివకృష్ణ,పాతకోట్ల రాము,షేక్ మౌలానా, జలాలుద్దీన్,శ్రీరాముల శ్రీనివాస్,పాలకి రవి,మండవ నరసయ్య, బీరవల్లి తరుణ్ రెడ్డి,నక్క సతీష్, దున్న దినేష్,దున్న శ్రీను, మన్నేం సత్యనారాయణ రెడ్డి, దేవరంగుల అరవింద్, షేక్ బాలేమియా,పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ 140వ ఆవిర్భావ దినోత్సవం



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం భారత జాతీయ కాంగ్రెస్ 140వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..1885 డిసెంబర్ 28న ప్రారంభమైన కాంగ్రెస్ పార్టీకి 140 ఏళ్ల ఘనమైన చరిత్ర ఉందని కొనియాడారు.దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడటమే కాకుండా, స్వతంత్ర భారత నిర్మాణంలో కాంగ్రెస్ పోషించిన పాత్ర అద్వితీయమని పేర్కొన్నారు. గాంధీ,నెహ్రూ వంటి మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని,పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జగదీశ్వర్ రెడ్డి కోరారు.జెండా ఆవిష్కరణ అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి,చనమల్ల జగదీశ్వర్ రెడ్డి,జాల చిన్న సత్తయ్య యాదవ్,చనమల్ల యాదవ రెడ్డి,మరెడ్డి యాదగిరి రెడ్డి,కమతం జగదీశ్వర్ రెడ్డి,మేడి వెంకన్న,మండల కాంగ్రెస్ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, నూతన సర్పంచులు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌కి పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఘన సన్మానం



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** రాయిని గూడెం సర్పంచ్ గుండు రామంజికి వారి స్నేహితులు 1992 పదవ తరగతి పూర్వ విద్యార్థులు తమ స్నేహితుడు సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో ఆదివారం రాయిని గూడెం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ గుండు రామాంజిని సన్మానించడం జరిగింది. ఇట్టి సన్మానంలో పాత జ్ఞాప కాలు వాళ్ళ భావాలు వాళ్ల యొక్క టెన్త్ క్లాస్ లో పాత జ్ఞాపకాలను అన్ని నెమరు వేసు కొన్నారు అలాగనే ఈ కార్యక్రమంలో అంతయ్య అందే సత్యం మేకల సత్యనారాయణ ముస్తఫా సతీష్ వీరబాబు సునీత పద్మ దన లక్ష్మి నాగమణి ఆదిలక్ష్మి నిర్మల శారద మంగమ్మ కుక్కడుపు గురవయ్య, నరసయ్య, నరసింహా చారి యాదగిరి రెడ్డి వెంకటేశ్వర్లు సూర్యనారాయణ నాగయ్య అంజయ్య శ్రీను కోటయ్య నాగయ్య శ్రీను రామకృష్ణ, ఏడుకొండలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన మండల రెవెల్లి పార్వతమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ధీరావత్ వెంకటేష్ నాయక్ మరియు మాజీ సర్పంచ్ బండి కృష్ణ కుటుంబ సభ్యులను పర్మర్శించి వారికి ఆర్థిక సహాయము అందచేశారు. ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ రెవెల్లి అశోక్ , నాయకులు రెవల్లీ యాదగిరి , పోవానం నర్సింహి , రెవల్లీ మారయ్య , రెవల్లీ నరేష్ ,రెవెల్లి వెంకటేష్ ,రెవెల్లి ప్రభాకర్ ,మొగిలిపాక సాయి శ్రీనివాస్ , పర్వతం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగరాజుకు నివాళులు

**దేవరకొండ, మేజర్ న్యూస్:**

దేవరకొండ మండలం శేరిపల్లి గ్రామం ఎస్సీ కాలానికి చెందిన ముదిగొండ నాగరాజు ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మరణించడంతో ఆదివారం ఎమ్మెల్యే బాలునాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నాగరాజు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో అఖిలభారత కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నార్కట్ పల్లి మేజర్ గ్రామపంచాయతీ నూతనసర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్ ఏర్పాటు చేసిన దానికి ముఖ్య అతిథిగా నార్కెట్ పల్లి మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఊశయ్య గౌడ్ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆకాంక్షలు నెరవేర్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులకు నాయకులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పరాయి పాలన బానిస సంకల నుండి దేశాన్ని విముక్తి చేసిన పార్టీ దేశ ప్రజల కోసం పుట్టిన పార్టీ అని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య. నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వడ్డే భూపాల్ రెడ్డి. ఎంపీటీసీ జిల్లా ఫోరం మాజీఅధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి. సీనియర్ నాయకుడు షర్టు సత్తయ్య. నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు గౌడ్. బాణాల భాస్కర్ రెడ్డి. వేముల నరసింహ. యానాల



రాసి రాంరెడ్డి. రాధారపు విజయలక్ష్మి. జిల్లా మహేష్ జిల్లా మహేష్ జొన్నలగడ్డ రాజశేఖర్.జొన్నలగడ్డ రాజశేఖర్. వేములవెంకన్న. బోడ శంకర్. గడ్డం పశుపతి. విద్య పురం సత్యనారాయణ. ఎస్.కె సమాదు. మాదాసు నరసింహ. ఎండి అజీజ్. ఐతరాజు వెంకన్న. తిరుగుడు రవి. సంపత్.శ్రీపతి గణేష్.జిల్లా చిన్న.మంద శ్రవణ్ కుమార్ ప్రసాదు.మేడి నవీను .పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటమండలం మునిపంపుల మధిర గ్రామమైన బోటి మీదిగూడెం గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని పల్లె ప్రజలతో పాటు బిజెపి నాయకులు వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మాజీ ఎంపీటీసీ కన్నె కంటి వెంకటేశ్వర చారి హాజరై మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మనకి బాత్ 129వ కార్యక్రమాన్ని తెలకలపల్లి గిరి ఇంట్లో వీక్షిస్తూ, మోడీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకై పాటుపడుతుందని నిరంతరం అట్టడుగు వర్గాల వారికి న్యాయం చేకూరే విధంగా అనేకమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థాయిలో భారత్ నిలిచిందని పలు అంశాలు వివరిస్తూకొనియాడారు, ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ బీజేపీ సీనియర్ నాయకులు యాదాసు లక్ష్మణ్ కుమార్,డోగిపర్తి భాస్కర్,ఏలూరి రవి,చోల్లేటి చంద్రశేఖరాచారి,గుండాల అంజయ్య,శుభకోటి శశి కృష్ణమాచారి,కర్నాటి నరేష్ నేత,తెలకలపల్లి పెద్ద బిక్షం,మామిండ్ల కృష్ణ,ఆదొండ హరినాథ్,బూడిద ఉదయ్ కుమార్,పున్న శ్రీకాంత్,మామిళ్ళ రామ్ నరేందర్,సూరపల్లి నరేష్,కొమిరి తిరుమల్,ఆదొండ శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ బండమీది యాదయ్యకు ఘన సన్మానం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని చల్మెడ గ్రామ సర్పంచ్గా ఎన్నికైన బండమీది యాదయ్యను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి ,సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంలు ఘనంగా సన్మానించారు.ఆదివారం నల్గొండలో సిపిఐ పార్టీ కార్యాలయంలో నూతన సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజల సమస్యల పరిష్కారంలో సర్పంచ్ బండమీది యాదయ్యకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సర్పంచ్ బండమీది యాదయ్య మాటాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ, గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని హామీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, సిపిఐ నాయకులు బుచ్చిరెడ్డి,బొమ్మరబోయిన లాలు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మునుగోడు,మేజర్ న్యూస్:** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ స్థాపించి 140 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగామునుగోడు మండల కేంద్రంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రె పార్టీ అంటేనే పేదల పార్టీ అనీ,కాంగ్రెస్ పార్టీతోనే అన్నీ వర్గాల వారికి న్యాయం చేకూరుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, చండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ ,డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచులు బొల్లం రమేష్, దాసరి గోవర్ధన్, జాల జంగయ్య,జీడిమడ్ల సైదులు, గోపగోని పాపయ్య, మాలుగు శ్రీనివాస్,జీడిమడ్ల నిర్మల దశరథ, కంభంపాటి జ్యోతి వెంకన్న,ఉప సర్పంచ్ లు వెదిరే విజేందర్ రెడ్డి,ఉప్పునూతల వెంకటేశ్వర్లు,మాజీ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, తాజా మాజీ సర్పంచ్ లు జిల్లా,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగ పోటీల్లో సత్తాచాటిన గౌస్ కొండ చిన్నారులు



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** ఢిల్లీలోయువైఎస్ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 4వ అంతర్జాతీయ యోగ పోటీల్లో బాలికల విభాగంలో మంచి ప్రదర్శన కనబరిచి మొదటి స్థానం కైవసం చేసుకున్న గౌసుకొండ గ్రామ ఉప సర్పంచ్ వాకిటి బాల్ రెడ్డి, గీత దంపతుల కూతురు వాకిటి ఆరాధ్య రెడ్డి, బాలుర విభాగంలో జంగారెడ్డి లక్ష్మి దంపతుల కుమారుడు రిషివర్ధన్ రెడ్డి సత్తా చాటారు. దీన్ దయాళ్ ఆడిటోరియం ఆవరణలో జరిగిన యోగ పోటీల్లో వాకిటి ఆరాధ్య రెడ్డి ,వాకిటి రిషివర్ధన్ రెడ్డి లు చేసిన ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యోగ గురువు నరేష్ చిన్నారులను అభినందించారు .ఇలాగే మరిన్నిపోటీల్లో ఉన్నతంగా ప్రదర్శించి అందరిమనస్సు ఆకట్టుకోవాలని కోరారు. యోగాలో పాల్గొన్న వారంతా ఆరాధ్య ,రిషివర్ధన్ లను అభినందించారు.

## ఉత్తరగిరి కరుణ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం



**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్ :** వైకుంఠ ఏకా దశి సందర్భంగా మాంద్ర కక్కిరేణి శివార్లలో ఉన్న నార్ల గుట్టపై నెలవైఉన్న మంగళ వారం నాడుశ్రీ ఉత్తగిరి కరుణలక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి నరసింహాచార్యుల ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించ బడుతుంది. మొదలు విక్వసేన పూజ,పుణ్యహవాచనం, స్వామి వారి ఎదురుకోలు, స్వామి వారి పాదాలు కడుగడం, నూతన పట్టు వస్త్రాలు, స్వామి వారి అమ్మవారి జిలుకర బెల్లం, కళ్యాణ తంతు,అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని దేవాలయ ప్రధాన పూజారి బ్రహ్మశ్రీ ఉత్తరపెల్లి నరసింహచార్యులు పత్రికా విలేకరుల తో మాట్లాడుతూ కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణం గుట్ట క్రింద వద్ద జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్ర మంలో మాంద్ర,కక్కిరేణి,ఉత్తటూర్,పిల్లిగూడెం, తిరుమలగిరి,వనిపాకల, నెమ్మని, చుట్టు ఉన్న గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహానికి ప్రాత్రలు కాగలరని అని అన్నారు.

## శానిటేషన్ క్లీనింగ్ మిషన్స్ బహుకరణ



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానమునకు పరిరిశుభ్రత నిర్వహణకు గాను ఒక్కొకటి రూ. 5,95లక్షల విలువ గల ఎలక్ట్రానిక్ మెకనైజ్డ్ క్లీనింగ్ మెషిన్స్ మూడింటిని దాతలు కృష్ణ జ్యువెలర్స్ హైదరాబాద్, వూటు రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ పూణే వారలు విరాళముగా అందజేసియున్నారు.ఇట్టి వెహికల్స్ ట్రయిల్ రన్ ప్రారంభించబడినది. ఇట్టి మూడు వెహికల్స్ లో రెండింటిని ఆలయ మాడవీధులు శుభ్రపరుచుట గాను మరియొక వెహికల్ ను అన్నప్రసాద విభాగము క్లీనింగ్ చేయుటకు ఉపయోగించనున్నట్లు గా ఆలయ అధికారులు తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ శాఖ అధ్యక్షుడు భారత లవ కుమార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గునీగంటి వెంకటేష్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మెరుగు శశికళ, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నోముల మమత బస్వారెడ్డి, కిసాన్ మండల అధ్యక్షులు ఫకీరు యాదిరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గ్యార సందీప్, ఉపాధ్యక్షులు కర్నాటి గణేష్, పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు సీత సుధాకర్, జింకల జై సూర్య, జిల్లా నాయకులు చేరాల సుధీర్,అసెంబ్లీ నాయకులు రుద్ర చందు, మక్తాల నరసింహ, నాయకులు తంగెళ్లమల్లేష్, భోగ నరసింహ, రవి, మహేష్,మహిళా నాయకులు గుర్రం హేమలత. తదితరులు ఉన్నారు.

# సమాజ సేవ మహోన్నతమైనది

**మునగాల, మేజర్ న్యూస్ :** కె.ఆర్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడ లోని ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో మునగాల మండలం నరసింహాపురం గ్రామంలో శీతాకాలపు ప్రత్యేక శిబిరం ఆదివారం కూడా కొనసాగింది. ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో. ఆదివారం శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు, కె. ఆర్. ఆర్. కళాశాల పూర్వ విద్యార్థి వై. గోపిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన విద్యార్థుల సమావేశానికి గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షత వహించగా, గోపిరెడ్డి మాటాడుతూ సమాజ సేవ ఉన్నతమైనదని, సేవ ద్వారా ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవచ్చునని, చదువుతూ పట్టణాల నుండి గ్రామాలకు విద్యార్థులు తరలివచ్చి జాతీయ సేవా పథకం ద్వారా శ్రమదానం, సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ ప్రత్యేక శిబిరంతో విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని, మానవీయ విలువలను, స్నేహ సంబంధాలను, విజ్ఞానాన్ని పెంచుకోవచ్చునని ఆయన అన్నారు. మరో అతిథి సూర్యాపేట జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్ మాట్లాడుతూ చేయి చేయి కలిపి గ్రామాలను పరిశుభ్రంగా చేస్తున్న విద్యార్థులు అభినందనీయులు అన్నారు. గ్రామంలో



ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అధికారిక విద్య, సాధారణ ఉపాధి లో లేని యువత, ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు, మాజీ సబ్ ఇన్స్పెక్టర్ గాలి శ్రీనివాస్, గ్రామ ఉపసర్పంచ్ రెడ్డెబోయిన ప్రశాంత్, వార్డు సభ్యులు అజీజ్ మియా. అశ్విని. నరేష్ .. నరేష్. కామేశ్వరి . కళ్యాణి.. బిక్షం. లక్ష్మీ నారాయణ. లక్ష్మయ్య. శ్రీను వెంకన్న . వినోద్ అంజయ్య. నాగరాజు లింగయ్య కనకయ్య .వెంకయ్య . హరీష్. మనోజ్. మహేష్. బాబు. యాదగిరి .ఎన్.ఎస్.ఎస్. సేవకులు, యువకులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జనహితమే జనయేత్రీ ఫౌండేషన్ అభిమతం



మిర్యాలగూడ, మేజర్ న్యూస్: జన హితమే జనయేత్రీ ఫౌండేషన్ అభిమతమని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా .మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. ఆదివారం మిర్యాల గూడపట్టణంలోనిబంగారుగడ్డ కైరెలి పాఠశాలలో ఏర్పాటు చేసిన జనయేత్రి ఫౌండేషన్ జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత నాలుగు ఏళ్ల కాలంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద పిల్లలకు నోట్ బుక్స్, పెన్సిల్ పెన్నులు, అందజేశామన్నారు. జిల్లాలో 12 ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వృద్ధులకు ఉచితంగా మందులు పంపిణి చేశామని,నడవలేనివికలాంగులకు ట్రై సైకిల్ అందించడంతో పాటు, మృతి చెందిన నిరుపేద కుటుంబాలకుదహనసంస్కారాల కోసం ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నామని తెలిపారు. జనవరి 25 న మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించే జనయేత్రీ ఫౌండేషన్ పంచమ వార్షికోత్సవ వేడుకలలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం ఫౌండేషన్ 2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ లు ఆజ్మత్ ఖాన్, శ్రీనివాసరావు లు ఫౌండేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాజ్ బాబాఅధ్య క్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు గాదె నర్సింహా, జజాల కృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమరోజు యాదగిరి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఆహ్మద్, సలహాదారులు దయాకర్ రెడ్డి,, అజ్మత్ ఖాన్, సైదా, జరీనా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు హుసేన్, కార్యదర్శి ,రవి మండల అధ్యక్షులు ద్రోణాచారి, కార్యదర్శి లక్ష్మణ్ ఫౌండేషన్ బోర్డు మెంబర్లు వరలక్ష్మి, మదిహ మునీర్, హైకోర్టు లాయర్ జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

## 25 ఏళ్ల రోడ్డు సమస్యకు పరిష్కారం



**మునుగోడు, మేజర్ న్యూస్:** మండలంలోని పలివెల గ్రామం మూడో వార్డులో గత 25 సంవత్సరాలు నుండి దాడి జితేందర్ రెడ్డి ఇంటి నుండి కొండోజు సత్యనారాయణ ఇంటి వరకు ఉన్న రోడ్డుపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడంతో, గ్రామస్తులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామనిమూడో వార్డు ప్రజలు వార్డు సభ్యుడు ఆనగంటి కృష్ణ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన తమ సొంత ఖర్చులతో జెసిబీ ద్వారా ఆదివారం రోడ్డు మరమ్మతులు చేయించారు. ఆనగంటి కృష్ణకు ఉపసర్పంచ్ చెరుకు సునీత సైదులుకు వార్డు సభ్యులు, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకుపల్లి వెంకన్న,ఉపసర్పంచ్ సునీత సైదులు,వార్డు సభ్యులు కొండూరి మాధవి మల్లికార్జున్, గోస్కొండ మల్లేష్,నాయకులు దాడి జితేందర్ రెడ్డి, సొల్లేటి నరసింహ చారి, పులిపాటి బిక్షం, దాడి రాజేందర్ రెడ్డి, మాధగోని శేఖర్, మార్త సత్తిరెడ్డి పాల్గొన్నారు.

## పోలీసుల సూచనలు తప్పకుండా పాటించాలి



**చింతపల్లి, మేజర్ న్యూస్‌:** చింతపల్లి మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మత్తులో రోడ్లపై వేగం గా, ఇష్టారాజ్యాంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులు కాకూడదని చింతపల్లి ఎస్ఐ ముత్యాల .రామ్మూర్తి కోరారు. నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఏవరైన అతిక్రమిం చినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు. ఎక్కడకూడా పోలీస్ అనుమతి లేకుండా న్యూ ఇయర్ కార్యక్ర మములు నిర్వహించరాదని,ఫామ్ హౌస్, క్లబ్స్ గేటెడ్ కమ్యూనిటీలో అనుమతి లేకుండా నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించ రాదన్నారు. వాటిని కూడా పరిమితి మించకుండా సౌండ్ వాడరాదు. ప్రజలను భయాందోలనకు, ఇబ్బందులకు గురి అయ్యే విధంగా క్రాకర్స్ “ ఆర్.కె స్ట్రా” సౌండ్ సిస్టమ్ లేదా అత్యధిక మోతాదులో గల సౌండ్ సిస్టమ్ (డి.జె ) ఏర్పాట్లు నిషేధించడం జరిగిందన్నారు. సాయంత్రం 6 గంటల నుండి ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి వాహనాలతనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేపట్టనున్నట్లు ఎస్సై తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం నిషేదమని, మైనర్లు, యువకులకు బైక్ లు ఇవ్వరాదన్నారు. త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్లను తీసివేసి వాహనాలు నడపడం శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహ నాలు సీజ్ చేయనున్నామని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని మండల వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తామని చెప్పారు.

## ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే..



**నూతనకల్, మేజర్ న్యూస్‌:** ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని డిసిసి కార్యదర్శి గుగులోత్ కృష్ణ నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఎగరవేసి మాట్లాడారు. దేశానికి స్వాతంత్రాన్ని తెచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని,తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం ఎల్లప్పుడు కృషి చేస్తుందని,ఆ దిశగానే నిరుపేదలకు ఇండ్ల పంపిణీ,రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలనే లక్ష్యంతో ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పొండ వుల లింగన్న, ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి,మరికంటి మధు,కంద ుకూరి శ్రీకాంత్,ఉప్పలయ్య,తొనుకునూరి సైదులు గౌడ్,భూరెడ్డి సంజీవరెడ్డి, ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి,బంటు బద్రి,మద్దెల సురేందర్,బద్దం ప్రశాంత్ రెడ్డి,మూడ్ శంకర్ నాయక్,కుంట చంద్రారెడ్డి, మేడిపల్లి అశోక్,మొగుళ్ళ వెంకన్న,నకిరకంటి మధు,మూడ్ మోహన్,కందుకూరి శ్రీకాంత్, దేవరకొండ సాయి,మరికంటి అశోక్,మూడ్ చందు, సానబోయిన శంకర్,గుగులోతు వెంకన్న, కాటేపల్లి దేవకుమార్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హద్దులు దాటితే కఠిన చర్యలు తప్పవు



**మునగాల, మేజర్ న్యూస్‌:** న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో మండల ప్రజలకు సూచించారు. న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజ లకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహిం చుకోవాల న్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దన్నారు. మండల ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించుకోవాలన్నారు.

## బిక్యా నాయక్‌కు నివాళి



దేవరకొండ మేజర్ న్యూస్:దేవరకొండ మండలంలోని బండమీది తండా కు చెందిన మైనంపల్లి మాజీ ఉప సర్పంచ్ రామావత్ బిక్య నాయక్ మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం వారి స్వగృహంలో రామావత్ బిక్య నాయక్ భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళుర్పించి, బిక్య నాయక్ మృతి బాధాకమన్నారు బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే బాలు నాయక్ పరామర్శించి, భరోసా కల్పించారువారితో పాటు మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, సర్పంచులు కొర్ర రాంసింగ్ నాయక్, భరత్ కుమార్, ఉప సర్పంచ్ రవి నాయక్,నాయకులు సీత్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఉచిత మెగా వైద్య శిబిరం



**చింతపల్లి మేజర్ న్యూస్‌:** చింతపల్లి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మాల్ లైఫ్ స్టార్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం సోమవారం నిర్వహిస్తున్నట్టు చింతపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు. ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ ఉచిత వైద్య శిబిరం నందు అనుభవజ్ఞులైన డాక్టర్లచే బిపి, షుగర్,టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయబడుతుందని తెలిపారు. చింతపల్లి మండల పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్

**దేవరకొండ, మేజర్ న్యూస్:** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం దేవరకొండ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించి ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ. భారతదేశ చరిత్ర అంటే అది కేవలం ఒక దేశ చరిత్ర మాత్రమే కాదు అది కాంగ్రెస్ పార్టీ పోరాట పటిమకు సజీవ సాక్ష్యం 1885 డిసెంబర్ 28న ఒక మహా ఆశయంతో మొదలైన ప్రస్థానం 140 వసంతాలు పూర్తిచేసుకుని 141 వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ పరిణామం అన్నారు భారతదేశానికి బ్రిటిష్ వారి నుంచి సంకెళ్ళను తెంచి భారతీయులకు స్వేచ్ఛ వాయువులను అందించిన పోరాట వేదికని ఆధునిక భారతదేశ నిర్మాణం కోసం పంచవర్ష ప్రణాళికలు, ఐఐటీలు, ఐఐఎంలు,, మరియు భారీ ప్రాజెక్టుల ద్వారా దేశాన్ని పారిశ్రామికంగా నిలబెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదని హరిత విప్లవం, శ్వేత విప్లవం, ఆకలి లేని భారతదేశంలో కోసం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసిన ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు ఉపాధి హామీ పథకం, విద్య హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం వంటి విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదిఅని అన్నారు. జాతీయ ఉపాధిహామీ చట్టం పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించాలిఅని కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్నారు.ప్రతి భారతీయుని గౌరవం దెబ్బ తీసేలా తీసుకున్న నిర్ణయాన్ని కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలి.అట్టడుగు పేద ప్రజలు కరువు కాటకాల్లో ఉన్నపుడు కాంగ్రెస్ తీసుకున్న ఉపాధి హామీ గొప్ప పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం కంకణం కట్టుకుంది.నేషనల్ హెరాల్డ్ కేసులో



కేంద్ర ప్రభుత్వం సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై అక్రమంగా కేసులు బనాయిస్తోందిఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు యునూస్, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు వేణుధర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, నజీర్ అహ్మద్, సురేష్ గౌడ్, రహత్ అలీ, రైస్, పున్నబోయిన సైదులు, గోవింద్ యాదవ్,తుల్చా నాయక్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, సర్పంచులు కొర్ర రాంసింగ్ నాయక్,బాబు రామ్,ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు, నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి నేటికి 140 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీగా ర్యాలీ తీశారు. అనంతరం మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాల అర్పించి భారతదేశానికి వారు చేసిన సేవలను కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. నూతనంగా సర్పంచిగా ఎన్నికైన నాయకులను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాందాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారిని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి, వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, శివన్నగూడ సర్పంచ్ రాపోలు యాదగిరి, రాజుపేటతండా సర్పంచ్ కొడాల వెంకట్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోడాల అల్వాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, మండల మహిళా యువ నాయకురాలు మెండు దీపికా రెడ్డి, మేటిచందాపురం పదం రవి, కుదబక్షపల్లి జయలక్ష్మి పందు గౌడ్, మాజీ ఎంపిటిసి వరప్రసాద్, తిరుగండ్లపల్లి పందుల లక్ష్మమ్మ, లెంకలపల్లి ఐతగోని పద్మ , కమ్మగూడ రమావత్ విజయ, మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్, సరంపేట నక్క రాములమ్మ, ఎరగ0డ్లపల్లి మాజీ సర్పంచ్ మాడం శాంతమ్మ వెంకటయ్య, ఏడుదొడ్ల సత్తిరెడ్డి, నుంసావత్ బిచ్చు నాయక్, శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, యూత్ నాయకులు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**మర్రిగూడ ,మేజర్ న్యూస్:** నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని రాజుపేటతండా సర్పంచ్ కొడాల వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం గ్రామపంచాయతీ ఆవరణంలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పథకాలను పకడ్బందీగా అమలు చేసే దిశగా వెళుతుందని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ 66% సీట్లను కైవసం చేస్తుందని రానున్న జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని వెంకట్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాజుపేటతండా గ్రామ ప్రజలకు వెన్నంటే ఉండి గ్రామపంచాయతీ అభివృద్ధి చెందే దిశగా ప్రణాళికలు రూపొందిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సన్మానం



**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కెట్ పల్లి మండలం చెరువుగట్టు గ్రామంలో పద్మశాలి అన్నదాన సత్రంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్గొండ డిసిసి అధ్యక్షులువచ్చిన పున కైలాస నేతను గజమాలతో సన్మానించారు. అంతకు ముందు కైలాసనేతో మాట్లాడుతూ పద్మశాలి కులస్తులు ఏ పార్టీతో గెలిచిన ప్రతి ఒక్కరినీ ఆహ్వానిస్తామని గ్రామంలో మంచి పనులు చేయాలని ఆయన అన్నారు. సర్పంచులకు వార్డ్ మెంబర్లకు ఉప సర్పంచ్ లకు ఎలాంటి ఇబ్బంది జరిగిన నాకు ఒక్క మాట చెప్పిన దాని త్వరగా తీరుస్తానని ఆయన అన్నారు. అనం తరం కైలాసనేత జిల్లాలోని పద్మశాలి సర్పంచ్లను, ఉపసర్పంచ్లను, వార్డు సభ్యులను, ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన పద్మశాలి నేతలకు భోజనం ఏర్పాటు చేయడం అయినది.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమరవత్తుకు మురళి నేత.నల్గొండ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు పుట్టపర్తిలో సత్యనారాయణ నేత. నార్కెట్ పల్లి మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గంజి రమేష్ నేత. నార్కట్ పల్లి మండల యువజన సంఘం నాయకుడు చెరుపెల్లి రఘుపతి. నార్కట్ పల్లి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గర్దాసు వెంకటేశ్వర్లు. కోట నరేష్. గర్దాసు కేశవులు. పెండెం వెంకన్న. పెండెం కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



**చింతలపాలెం, మేజర్ న్యూస్:** చింతలపాలెం మండల కేంద్రంలో నిర్వహించిన భారత జాతీయ కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ,"దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్. సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య పరిరక్షణకు అంకితమై పనిచేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్.ఈ రోజు రైజింగ్ కాంగ్రెస్‌గా దేశవ్యాప్తంగా బలోపేతమవుతున్న కాంగ్రెస్ పార్టీ 2029 ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయం.రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి, రాహుల్ గాంధీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరిస్తారు"అని విశ్వాసం వ్యక్తం చేశారు.అలాగే పేదలు, రైతులు, కార్మికులు, యువత సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వంతో కూడిన పాలనను అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వేమూలూరి రంగచారి,కాంగ్రెస్ పార్టీ సర్పంచులు లకావత్ సైదులు,కరణం హనుమయ్య,రాములు నాయక్,సకినాల తిరుపతిరావు, గుగులోత్ శ్రీను నాయక్, పార్టీ సీనియర్ నాయకులు హనిమిరెడ్డి, సీతారెడ్డి, రంగాచారి, శ్రీనివాసరెడ్డి,,మలావత్ సామ్య, జానీమియా, శంకరాచారి, దొండపాటి వెంకటరెడ్డి, గంధం చంద్రయ్య, చింతలచెరువు కొండ, వాంకుడోత్ హుస్సేన్, రామకృష్ణారెడ్డి, రామిరెడ్డి, నరేందర్ రెడ్డి, సంతోష్, కృష్ణారెడ్డి, నాగాచారీ, హుస్సేన్, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**చిట్యాల,మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ 140ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చిట్యాల పట్టణంలోని కనకదుర్గ గుడి వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాను ఆదివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య యాదవ్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో మున్సిపల్ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ అని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల అమలుతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోకల దేవదాసు, మేడిశెట్టి ఉమాశంకర్ లను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మారగోని ఆంజనేయులు గౌడ్, పందిరి శ్రీనివాస్ ,వనమా వెంకటేశ్వర్లు, ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్, బెల్లి సత్తయ్య, ఇబ్రహీం, రేముడాల మధు, కోనేటి ఎల్లయ్య, జగిని బిక్షం రెడ్డి పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి కరపత్రం ఆవిష్కరణ



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో ఈనెల 30 ముక్కోటి ఏకాదశి సంద ర్భంగా నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాదు, ఆలయకమిటీ సభ్యులతో కలిసి కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దోసపాటి కోటేశ్వర్.చల్ల వాసుదేవ్.బూరుగు జనార్ధన్. ఇడుపుల బిక్షమయ్య.దోసపాటి రఘు.బండారు రాంబాబు.బండారి రమేష్. మట్టిపల్లి శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.